# అల్లరి
ALLARI



## పెద్దల మాట



మనది కాని వస్తువుపై
వ్యామోహం
పెంచుకోవడం మూర్ఖత్వం.
**- రవీంద్రనాథ్ ఠాగూర్**

## టంగ్ ట్విస్టర్స్

Yellow butter,
purple jelly, red
jam, black bread.

## జతచేయండి



## హిందీ కథ

# గాడిది తొవ్వ

...✍ పత్తిపాక మోహన్

**ఒకపారి** నస్రుద్దిన్‌కు పనివడి పొద్దుగాలనే కొడుకుతోని గల్శి పొరుగూరికి బైలెల్లిండు. కొడుకు శిన్నోడాయె! ఎక్వ నడుసుడు అలవాటు లేదని.. గాడిదిమీద ఎక్కిచ్చి, పక్కన నడువవట్టిండు. కొద్దిగ దూరం బోంగనే.. పక్కూరి మౌల్వీ సాబ్ ఎదురువడ్డడు. ఈళ్లను సూడంగనే.. ''ఏం మియా! మీ నాయిన పెద్దోడు. గాయినెను నడిపిచ్చి, నువ్వేమో గాడిదిమీద పోతున్నవా!?'' అంట మందలిచ్చిండు. దాంతోని కొడుకు దిగి.. గాడిదిమీద నస్రుద్దిన్‌ను కూసుండవెట్టి, ముందు నడిశిండు. అంతట్లకే ఆళ్ల సుట్టం ఎదురై.. ''గాడిదికి గాడిది ఉన్నవ్.. కొడుకును నడిపిచ్చి నువ్వు గాడిదిమీద పోతవా!? దిమాకుందా నీకు!?'' అంట దిట్టిండు. గిట్ల గాదనుకుంట.. నస్రుద్దిన్, కొడుకు ఇద్దరు గల్శి గాడిది మీదెక్కింండ్రు. అది తిప్పల వడుకుంట.. మెల్లగమెల్లగ వోవట్టింది. అయ్యాకొడుకులిద్దరూ గాడిది మీదికెక్కి పోవుడు సూశిన ఓ ఆసామి.. ''మీ ఇద్దరికీ ఇమానం.. దయా లేదు. దున్నపోతుల్లెక్క ఉన్నరు. మీకు దిమాక్ ఏమన్న ఉన్నదా!? ఇద్దరూ ఒక్కపారే గాడిదిమీద ఎక్కుతరా!'' అంట ఇయ్యరమయ్యర దిట్టిండు. ఎట్లయినా పంచాయితే అయితుందనుకుంట.. గాడిదిని శెరోదిక్కు వట్టుకొని, అయ్యాకొడుకులు నడుసుకుంట వోయింండ్రు. మల్ల సూశినోళ్లంతా.. ''గాడిదున్నా నడుతాంండ్రు పిచ్చోళ్లు!'' అంట నవ్వవట్టింండ్రు.



## మీకు తెలుసా?



**కొందరి** చేతికి పేపర్ దొరికితే చాలు.. చకచకా విమానం బొమ్మ తయారుచేసి, గాల్లోకి ఎగరేస్తారు. అలాంటి పేపర్ విమానాలకూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నదని మీకు తెలుసా? అమెరికాలో మే 26ను 'నేషనల్ పేపర్ ఏరోప్లేన్ డే'గా జరుపుకొంటారు. ఈరోజు పిల్లలే కాదు పెద్దలు కూడా 'పేపర్ ప్లేన్స్' తయారుచేయడానికి, వాటితో ఆడుకోవడానికి ఉత్సాహం చూపుతారు.

## పూరించండి

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**



r_t



b_t

## పద్యం - భావం



**పసుల వన్నె వేరు పాలెల్ల ఒక్కటి**
**పుష్పజాతి వేరు పూజ ఒకటి**
**దర్శనంబులారు దైవంబు ఒక్కటె**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** మనుషులంతా ఒక్కటే. పశువులు వేరువేరు రంగులలో ఉన్నప్పటికీ.. అవి ఇచ్చే పాలు మాత్రం తెల్లగానే ఉంటాయి. అలాగే మనుషులు వివిధ వర్ణాల వారైనా.. మనసులు మాత్రం ఒకటిగా మసలుకోవాలి. పూవులు వేరువేరు రంగులతో ఉన్నా.. పూజకు ఉపయోగపడటంలో అవన్నీ ఒక్కటే గదా!